https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 354 ఆదివారం 5-4-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# బాసరకు రూ.225 కోట్లు

**ఆలయ అభివృద్ధి పనుల కోసం మంజూరు**

**రేపు సీఎం చేతుల మీదుగా భూమిపూజ**

**రాష్ట్రంలోని ఆలయాల పరిసరాల్లో..ఇకపై తిరుమల తరహా నిబంధనలు**

**రాజకీయ పార్టీల సభలు, ప్రదర్శనలు, జెండాలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట**

**ఎంతటి వీఐపీలైనా ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు నో ఎంట్రీ: సీఎం రేవంత్‌రెడ్డి**

**ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష**



హైదరాబాద్, ఏప్రిల్ 4
బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.225 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించనున్నారు. పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న బాసర అమ్మవారి క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. నిత్యం అక్షరాభ్యాసాలతో ఈ క్షేత్రం విరాజిల్లుతుంది. వసంత పంచమి, తదితర పవిత్ర రోజుల్లో ఇంకా ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా దర్శనానికి తరలివస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా.


అయితే ప్రస్తుతమున్న దేవాలయ ప్రాంగణం ఇరుకుగా ఉండటమే కాకుండా క్యూ కాంప్లెక్స్ సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సీఎం రేవంత్‌రెడ్డి శృంగేరి పీఠాధిపతుల ఆశీర్వాదం, అనుమతి తీసుకుని ఆలయ పునరుద్ధరణ పనులకు రూ.225 కోట్లు మంజూరు చేశారు.

**ఆలయాల ప్రాంగణాల్లో ఆధ్యాత్మికతకు పెద్దపీట..**

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిని పరిశీలించిన సీఎం.. పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలన్నారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలని అన్నారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణం బయటే నిలిచిపోవాలని, ప్రాంగణంలోకి కేవలం విద్యుత్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ప్రధాని కలలు కంటున్నారు

**రెండు చోట్లా గెలుపు మాదే: మల్లికార్జున్ ఖర్గే**



పుదుచ్చేరి: తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల్లో తమ విజయావకాశాలు చాలా బాగున్నాయని చెప్పారు. శనివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రజలు డీఎంకే, కాంగ్రెస్‌తో ఉన్నారని, బీజేపీతో కాదని అన్నారు. 'కాంగ్రెస్, డీఎంకే కూటమి పాండిచ్చేరిలో గెలుపు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్‌దే ఎప్పుడూ విజయం. మా రికార్డు చాలా బాగుంది. ప్రధానమంత్రి కలలు కంటున్నారు. మేము మాత్రం కలగనడం లేదు. ప్రజలు మాతో ఉన్నారు, ప్రధాని మోదీతో కాదు. ఎన్నికల్లో మాకు విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి' అని ఖర్గే చెప్పారు. దీనికి ముందు ఆయన పాండిచ్చేరిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు. పుదుచ్చేరిలోని అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ), భాగస్వామ్య పార్టీ బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేసిందని ఖర్గే ఆరోపించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పుదుచ్చేరికి పూర్తి స్థాయి హోదా ఇవ్వాలి. ఎందుకంటే ప్రభుత్వ ప్రక్రియలో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారు. పుదుచ్చేరిలో 30 శాతం కమిషన్ వ్యవహారం నడుస్తోంది. ఎన్ఆర్, బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేస్తున్నారు. అన్నిచోట్లా అవినీతి జరుగుతోంది. అవినీతి అస్సలు లేదని మోదీ చెబుతున్నారే కానీ ప్రతీదీ లూటీ చేసి అదానీకి కట్టబెడుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ బీజేపీ ప్రభుత్వం 450 లిక్కర్ షాపులు తెరవడాన్ని, డ్రగ్స్ కేసులు పెరగడాన్ని ఆయన ప్రశ్నించారు. పుదుచ్చేరిలో జరిగిన 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ 10 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. డీఎంకే 6 సీట్లు గెలుచుకుంది. బీజేపీ, కాంగ్రెస్ చెరో 6 సీట్లు దక్కించుకున్నాయి. 84.8 శాతం పోలింగ్ జరిగింది. దీనికి ముందు 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లతో మెజారిటీ సాధించగా, ఏఐఎన్ఆర్‌సీ 8 సీట్లు, అన్నాడీఎంకే 4 సీట్లు, డీఎంకే 2 సీట్లు గెలుచుకున్నాయి. 83.6 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పుదుచ్చేరి ప్రస్తుతం అసెంబ్లీ గడువు జూన్ 15వ తేదీతో ముగియనుంది.

# కేరళలో ఎల్‌డీఎఫ్‌కు ఉద్వాసన

**బీజేపీ విజయం ఖాయం: మోదీ**



**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువల్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు.

# ఐదేళ్లు ప్రశాంతంగా జీవించాలంటే బీజేపీని ఐక్యంగా అడ్డుకోండి

**మమత పిలుపు**



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతాబెనర్జీ బీజేపీపై మరోసారి నిప్పులు చెరిగారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని కలిసికట్టుగా అడ్డుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీకి మతాలంటే గౌరవం లేదని, అశాంతిని సృష్టించడం, మాల్దాలో స్థానికులను టార్గెట్ చేయడం, రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ఏజెన్సీలను దుర్వినియోగపరచడం చేస్తోందని ఆరోపించారు. పశ్చిమబెంగాల్‌లోని మానిక్‌చక్‌లో శనివారంనాడు నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడారు. 'రాబోయే ఐదేళ్లు మీరు ప్రశాంతంగా జీవించాలనుకుంటే బీజేపీని కలసికట్టుగా అడ్డుకోండి. దేశాన్ని బీజేపీ నాశనం చేసింది. వారికి ఏమతమన్నా గౌరవం లేదు. వాళ్లు చెప్పే మతాన్నే అందరిపై రుద్దుతారు. కాళీ మాతకు నైవేద్యంగా చేపలు, మాసం కూడా సమర్పిస్తుంటాం. మరి బీజేపీ ఏమతం గురించి బోధ చేయాలనుకుంటోంది. ముందు వాళ్లు బెంగాలీ సంస్కృతి గురించి అవగాహన చేసుకోవాలి' అని మమతాబెనర్జీ అన్నారు. బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా రెచ్చిపోవద్దని మమత సూచించారు. 'వాళ్లు ఇబ్బందులు సృష్టించాలనుకుంటున్నారు. ప్రతి ఏరియా నుంచి 30 నుంచి 40 మందిని అరెస్టు చేస్తారు. మాల్దాలో ఇదే జరిగింది. అమాయక ప్రజలను అరెస్టు చేస్తున్నారు. మోటా భాయ్ చేతుల్లో ఎన్ఐఏ, సీబీఐ, ఈడీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ ఉన్నాయి. మోటా భాయ్ మనలను దొంగలని పిలుస్తుంటారు. సరిహద్దుల నుంచి వస్తున్న డబ్బు ఎక్కడికి పోతోంది? బెంగాలీ మాట్లాడే వారిని మీరు (బీజేపీ) చొరబాటుదారులను పిలుస్తున్నారు. నిజానికి మీరే పెద్ద చొరబాటుదారులు. ఎన్నికలప్పుడే ఇక్కడికి వచ్చి బలవంతంగా ఓట్లు రాబట్టుకునే చర్యలకు పాల్పడుతుంటారు'

## ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి మున్సిపల్ పీఠాలు బీఆర్ఎస్ సొంతం

**ఖానాపూర్ ఎన్నిక నేటికి వాయిదా**

ఇబ్రహీంపట్నం, మంచిర్యాల, ఖానాపూర్, హైదరాబాద్ ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల నేతల మధ్య విభేదాలు తదితర కారణాల వల్ల వాయిదా పడి న పలు మున్సిపాలిటీల చైర్మన్ ఎన్నికలు 51 రోజుల తర్వాత శనివారం జరిగాయి. ఇందులో రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం, మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలు బీఆర్ఎస్ సొంతమయ్యాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక మాత్రం ఆదివారానికి వాయిదా పడింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ టేకు ల సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 13 వార్డుల్లో, కాంగ్రెస్ 8, బీజేపీ 2, ఓ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. చైర్మన్ ఎన్నికకు ముందే బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి ఆకుల యాదగిరి, కాం గ్రెస్ కౌన్సిలర్లు, ఓ బీజేపీ కౌన్సిలర్, ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశం నుంచి వెళ్లిపోయారు. కానీ, 12 మంది బీఆర్ఎస్ సభ్యులు, ఓ బీజేపీ సభ్యుడు, స్వతంత్ర అభ్యర్థితో కలిసి 14 మందితో కోరం ఉండడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అలాగే, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కు చెందిన గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐకి చెందిన మిట్టపల్లి సరిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీలో 22 వార్డులుండగా.. బీఆర్ఎస్ కు 10సీట్లు, మిత్రపక్షమైన సీపీఐకి 4స్థానాలు దక్కా యి.



# భారీ ఉగ్రకుట్ర భగ్నం..

**నలుగురు ఉగ్రవాదుల అరెస్టు..**



ఢిల్లీ: దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లావత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాప్లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై బీఎన్ఎస్, ఉపా చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ప్లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# రోహిత్‌రెడ్డికి ముగిసిన కస్టడీ

**ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 4
రాష్ట్రంలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్, కాల్పుల కేసులో ప్రధాన నిందితులైన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, రితీశ్‌రెడ్డి, నమిత్ శర్మ పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. దీంతో పోలీసులు వారిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. కాగా, నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని, మరో మూడు రోజులపాటు వారిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ అధికారులు శనివారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిని రోహిత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే విడతల వారీగా ఆరు రోజులపాటు విచారించిన సిట్.. ఇంకా విచారించడానికి ఏముందని కోర్టుకు విన్నవించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును సోమవారానికి వాయిదా వేసింది. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. మూడు రోజుల కస్టడీలో నిందితుల నుంచి సిట్ పలు కీలక విషయాలు రాబట్టింది. మార్చి 14న జరిగిన డ్రగ్స్ పార్టీలో రితీశ్‌రెడ్డి లైసెన్స్‌డ్ గన్‌ను నమిత్‌శర్మ ఎందుకు తీసుకున్నాడు? కాల్పులు ఎందుకు, ఎవరి ఆదేశాల మేరకు చేశాడు? అసలు నమిత్ శర్మ, రోహిత్‌రెడ్డికి మధ్య సంబంధమేంటి? వీరికి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా సభ్యులతో సంబంధాలు ఉన్నాయా? మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆర్థిక లావాదేవీలు, విదేశాల్లో వ్యాపారాలు, గత ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ పార్టీలు ఎక్కడ జరిగాయి? ఆ పార్టీల్లో ఎవరెవరు పాల్గొన్నారు? వంటి కీలక విషయాలను రాబట్టింది.


## మున్సిపల్ కౌన్సిలర్ గంగాధర్‌ను పరామర్శించిన డాక్టర్ రఘు



**జగిత్యాల, ఏప్రిల్ 04**

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ కొక్కు గంగాధర్ ఇటీవల మాతృవియోగం చెందగా శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ రఘు



**జగిత్యాల ఏప్రిల్ 04**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన అనుపురం నాగేశ్ గౌడ్ రేవతి కుమారుని వివాహం శనివారం జరగగా డాక్టర్ రఘు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయికల్ లోని జగిత్యాల రోడ్డులో గల జీజీ గార్డెన్స్ లో జరిగిన వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, నందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐతుపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణి



**పెగడపల్లి ఏప్రిల్ 04**

పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2 లో టీచర్ అంజమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికహర దృష్ట కోడిగుడ్లు మరియు బాలామృతాము పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమాజం ఆరోగ్యం పై ఉన్న చైతణ్యం స్పష్టమవుతుంది పిల్లల శారీరక మానసిక అభివృద్ధి కి ఇది ఎంతో ఉపయోగకరం తల్లి తల్లితండ్రులు పాల్గొనడం వాళ్ళ పౌష్టికహర ప్రాముఖ్యత పై అవగాహనా పెరుగుతుంది.

## గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన బీ ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపు రెడ్డి.

**హైదరాబాద్ ఏప్రిల్ 04,**



దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న లోక బాపు రెడ్డి.గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని లోక బాపు రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి ఆరోపించారు...

# బరాబర్ అధికారంలోకి వస్తాం

### ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది మంత్రి వివేక్..

**నిబద్ధతో ఉన్న కూటమి కౌన్సిలర్లు**

**అంతిమ విజయం బిఆర్ఎస్, సిపిఐ కూటమిదే..**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్..**



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04, (మన సమాజం):**

వచ్చే అసెంబ్లీ ఎన్నికలో బరాబర్ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. క్యాతనపల్లిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 మంది కౌన్సిలర్లు ఉన్న కూటమి చైర్మెన్ కావాల్సి ఉండగా కేవలం 7 మంది ఉన్న కాంగ్రెస్ ఏ విధంగా పీఠం కైవసం



చేసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. అధికార దాహంతో మంత్రి వివేక్ ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని మండిపడ్డారు. ఫిబ్రవరి 17వ తేదీన కౌన్సిల్ హాల్ లో మంత్రి వివేక్, ఎంపి గడ్డం వంశీకృష్ణ సమక్షంలోనే దుశ్శాసన చర్య జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయమన్నారు. ఎన్నిక సమయంలో కాంగ్రెస్ నాయకులే రాళ్ళ దాడికి పాల్పడితే తమపై కేసులు పెట్టడం నిచనియమైన చర్య అన్నారు. లాఠీ ఛార్జీలు, అరెస్టులు, ప్రలోభాలు, బెదిరింపులు, మరెన్నో కుట్రలు చేసిన తమ కూటమి కౌన్సిలర్లు నిబద్ధతతో ఉండటంతో చైర్మెన్, వైస్ చైర్మెన్ పీఠం కైవసం చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వివేక్ సహకరించాలని కోరారు. సింగరేణిలో తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**క్యాతనపల్లి గెలుపు అసెంబ్లీ**

**ఎన్నికల గెలుపుకు మలుపు**

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్..**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు తిరిగి అసెంబ్లీలో గెలుపుకు ఒక మలుపు లాంటిదని అని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిగణించారు. అలాగే కౌన్సిలర్లలో ఉన్న నిబద్ధత, బాల్క సుమన్ లో ఉన్న పట్టుదల గెలుపుకు నాంది పలికిందన్నారు.

**అంతిమ విజయం బిఆర్ఎస్ దే..**

**ఎమ్మెల్యే కోవ లక్ష్మీ..**

మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్ని కుట్రలు పన్నిన అంతిమ విజయం బిఆర్ఎస్ సిపిఐ కూటమిదే అయ్యిందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా గౌరవించాల్సిం దేనని అన్నారు. అనంతరం చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మున్సిపల్ చైర్మెన్ గోడిసెల సంధ్యారాణి – రాజరమేష్, వైస్ చైర్మెన్ మిట్టపల్లి సరిత – శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హస్తానికి కేరళం దక్కేనా?

**అధికారంపై యూడీఎఫ్ ఆశలు**

**4 నెలల క్రితం స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిదే పైచేయి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4**

వరుసగా పదేళ్లపాటు అధికారంలో ఉండడంతో ఎల్‌డీఎఫ్ సర్కారుపై ప్రజల్లో నెలకొన్న సహజ వ్యతిరేకత. దశాబ్దకాలం దూరమైన అధికారాన్ని తిరిగి దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్న యూడీఎఫ్.. దశాబ్దాలుగా ఈ రెండు కూటముల మధ్యే కేంద్రీకృతమైన ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఎన్డీయే.. వెరసి కేరళలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. రాష్ట్రంలోని 140 స్థానాలకు ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరగనుండగా.. ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎ?ఫది పైచేయిగా కనిపిస్తోంది. అయితే ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమికి, యూడీఎ?ఫకు మధ్య ఓట్ల శాతం తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలోని ఓటర్లలో 47 శాతానికి పైగా ముస్లింలు, క్రైస్తవులు ఉండడంతో రెండు కూటములు వారి ఓట్ల కోసమే గట్టి ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి సాధ్యమైనన్ని సీట్లు, ఓట్ల శాతాన్ని పొందాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. 2021 ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 140 సీట్లకుగాను ఎల్‌డీఎఫ్ 95 సీట్లు సా?ధించింది. అయితే ఈసారి ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు రెండింటికీ కలిపి సంఖ్యాబలం 130 దాటకపోవచ్చునని, ఈ క్రమంలో ఒక్కో కూటమి 70–60 మధ్య సీట్లు సాధించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. రెండు కూటములకూ దాదాపు 40్న ఓట్లు ఉన్నందు ప్రజాభిప్రాయం కొద్దిగా మారినా ఫలితాల్లో తేడా ఉంటుందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. 2021 ఎన్నికల్లో ఒక్కచోట కూడా గెలవలేకపోయిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. ఈసారి మాత్రం 8 నుంచి 10 సీట్లు దక్కించుకునే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. నీమామ్, పాలక్కాడ్, త్రిసూర్, మంజేశ్వరంతోపాటు 9 స్థానాల్లో ఎన్డీఏ బలంగా పోటీ ఇస్తుండడంతో ఆయా చోట్ల త్రిముఖ పోటీ జరగనుంది. ఈ తొమ్మిదింటిలో ఆరు సీట్లు ప్రస్తుతం ఎల్‌డీఎఫ్ సిటింగ్ స్థానాలు కావడం గమనార్హం. కాగా, గత ఎన్నికల్లో ఎన్డీఏ 12.41 శాతం సీట్లు సాధించింది. 2025లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 1,919 వార్డులను గెలుచుకుంది.

**సీఎం పదవికి గట్టిపోటీ..**

కేరళంలో సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో రమేశ్ చెన్నితాల, వీడీ సతీశన్ మధ్య గట్టి పోటీ ఉన్నప్పటికీ.. ఎన్నికలయ్యాక కేసీ వేణుగోపాల్ కూడా రంగంలోకి దిగే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి అయిన వేణుగోపాల్.. రాహుల్‌గాంధీకి ఆంతరంగికుడు. కాగా, కాంగట?్రకు ప్రస్తుతం ఉన్న 22 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 19 మందికి తిరిగి టికెట్లు ఇచ్చింది. ఈసారి క్రైస్తవ ఓట్లను అధికంగా నమ్ముకుని 22 మంది క్రిస్టియన్ అభ్యర్థులకు సీట్లు కేటాయించింది. ముస్లింలకు 12, నాయర్‌లకు 21 సీట్లు, ఎజవ అభ్యర్థులకు 20, బ్రాహ్మణులకు మూడు సీట్లు కేటాయించింది.

**ప్రభుత్వ వ్యతిరేకత ఎవరికి లాభం?**

రాష్ట్రంలో పదేళ్లుగా ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉండడంతో ప్రభుత్వంపై సహజంగానే కొంత వ్యతిరేకత నెలకొందన్న అభిప్రాయాలున్నాయి. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఎంతమేరకు సఫలమవుతుందన్న విషయంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పదేళ్ల తమ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపైనే ఆ కూటమి ఆధారపడి ఉంది. అయితే శబరిమల బంగారం అపహరణ, భూఆక్రమణలు, రైతుల అసంతృప్తి వామపక్షాలకు వ్యతిరేకంగా మారే అవకాశాలున్నాయి. 2025 డిసెంబరులో జరిగిన స్థానిక ఎన్నికల్లో యూడీఎ?ఫకు 38.8 శాతం ఓట్లు రాగా, ఎల్‌డీఎ?ఫకు 33. 4 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. మెజారిటీ స్థానిక సంస్థలను కాంగ్రెస్ కూటమే గెలుచుకుంది. సీపీఐ(ఎం) ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, ఆ పార్టీ నేతలు పలువురు కాంగ్రెస్, బీజేపీలో చేరడం కూడా యూడీఎఫకు కలిసివచ్చే అంశాలుగా మారాయి. అయితే సీపీఐ(ఎం) నుంచి వచ్చిన కొందరు నేతలకు కాంగ్రెస్ ఇవ్వడంతో సొంత పార్టీ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇది ఆ పార్టీకి నష్టం చేకూర్చవచ్చని అంటున్నారు. పైగా, మహిళలకు పెద్దగా ప్రాతినిధ్యం లేకపోవడం, కేసీ వేణుగోపాల్‌కు సన్నిహితులైన వారికే 60 శాతం పైగా టికెట్లు కేటాయించడంపైనా అసంతృప్తి వ్యక్తమవుతోంది. పలువురు తిరుగుబాటు అభ్యర్థులను వేణుగోపాల్ స్వయంగా కలిసి శాంతింపజేసే ప్రయత్నం చేస్తున్నారు.

## వీరహనుమాన్ విజయ యాత్రలో గాయపడ్డ గుర్రాల రాజ్‌కి ఆపరేషన్ చేయించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు

**కోరుట్ల టౌన్ ఏప్రిల్, 04**

కోరుట్ల పట్టణంలో మొన్న జరిగిన వీర హనుమాన్ విజయయాత్రలో ప్రమాదవశాత్తు గుర్రాల రాజ్ కుమార్ కి ముక్కుపై బలమైన గాయం తగలగ వెంటనే స్పందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు వెంటనే స్పందించి కోరుట్లలోని రేనే హాస్పిటల్లో చికిత్స అందించి డాక్టర్ సూచనమేరకు ఆపరేషన్ చేయాలనీ సూచించాగా డాక్టర్ అనూప్ రావు వెంటనే కరీనగర్ కి పంపించి తన సొంత ఖర్చుతో (సుమారు లక్ష రూపాయల పైన) కరీంనగర్ లోని ప్రముఖ ఈ ఎన్ టీ హాస్పిటల్ లో లేజర్ ఆపరేషన్ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మినారాయణ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు,బీజేపీ నాయకులు మాడవేణి నరేష్, సుదవేణి మహేష్ గిన్నెల



శ్రీకాంత్ , తులసి కృష్ణ, బేక్కం అశోక్ పాల్గొన్నారు

# సౌకర్యాలు లేని కేజీవీబీలు...

**నిజామాబాద్**

నిర్మల్ జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లల కోసం సర్వ శిక్ష అభియాన్ కింద ఏర్పాటు చేసిన కేజీబీవీ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు వరదల్లో వచ్చి పడుతున్నాయి. నిర్మల్ జిల్లాలో మొ త్తం 19 కేజీబీవీ ఉన్నాయి. ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రవేశా లు కల్పిస్తున్నారు. 6 నుంచి 10 తరగతి వర కు ఉన్న పాఠశాలలో 240 మంది ఇంటర్ వరకు ఉన్న కేజీబీవీలో 340 మంది విద్యార్థులను చేర్చుకోవాల్సిన నిబంధన ఉన్న జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంస్థల్లో ఆడపిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు.ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు మాత్రమే చేసుకోవలసి ఉండగా స్థానికంగా ఉన్న పోటీ నేపథ్యంలో ఒక్కొక్క క్లాసులో 50 నుంచి 70 మంది వరకు విద్యార్థులు చదువుతున్నట్టు కేజీబీవీఎస్ఓ లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీలకు ప్రభుత్వ భవనాలు ఉన్నప్పటికీ అం దులో 240 మంది పాఠశాల స్థాయిలో 3 60 మంది కళాశాల స్థాయిలో వసతులు కల్పించవలసి ఉన్న పరిమితికి మించి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడంతో కేజీబీవీలు విద్యార్థులతో కటకటలాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐదవ తరగతి పాసైన బాలికలందరినీ గురుకులాల్లో రీయంట్రీ పరీక్ష రాయించిన అక్కడ సీట్లు తక్కువగా ఉండటంతో తిరిగి కేజీబీవీ వైపు మొగ్గు చూపుతున్నట్టు కేజీబీవీ ఉపాధ్యాయులు తెలిపారు.జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలో గత రెం డేళ్లుగా విద్యార్థుల అడ్మిషన్ల జోరుగా సాగుతున్నాయి. కేజీబీవీ పాఠశాలలో ఆడపిల్లల కు రక్షణగా ఉండడం, మంచి చదువు అం దించడం పోషక విలువలు ఆహారం ప్రతిరోజు వ్యాయామం ఆటలు ఇతర సామాజిక అంశాలపై ఆడపిల్లలకు విద్య అందించడం తో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కేజీబీల వైపు మొగ్గ చూపేలా ప్రోత్స హిస్తున్నారు. ఈ పాఠశాలలో చేర్చే పిల్లల్లో తల్లిదండ్రులు లేని వారు ఆర్థికంగా పేదరికం లో ఉన్నవారు కార్మికుల పిల్లలు వ్యవసాయ కూలీల పిల్లలు ప్రాధాన్యత క్రమంలో చేర్పిం చు కోవలసి ఉన్న స్థానిక నేతల ఒత్తిళ్లు రాజకీయ పైరవీలు అధికారుల సూచనలు కారణంగా వేరే పిల్లలు కూడా చేర్చుకోవాల్సి వస్తుందని ఎస్వోలు వాపోతున్నారుఈ సం వత్సరం ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ప్రతి క్లాసులో 40 మంది విద్యార్థులను మాత్రమే తీసుకోవాల్సి ఉన్న మెజార్టీ కేజీబీవీలో 60 నుంచి 70 వరకు అడ్మిషన్లు నిర్వ హించగా మరో 20 మంది వెయిటింగ్‌లో ఉన్నట్లు కేజీబీవీ పాఠశాలల నిర్వహకులు తెలిపారు. కేజీబీవీలో విద్యాబోధన అవసరమయ్యే తరగతి గదులు బెంచీలు మరుగు దొడ్లు స్నానపు గదుల కొడతా డైనింగ్ హాల్ కొత్త కారణంగా విద్యార్థులు దశలవారీగా భోజనం చేస్తున్నారు. పాఠశాల భవనాలు కొన్ని కొత్తవి కాగా పాత భవనాలు నిర్వహిస్తున్నావుగా అవి వర్షాలకు కురుస్తూ విద్యా ర్థులు చదువుకో ఆటంకం కలిగిస్తున్నాయి. ఇప్పటికే అన్ని కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్లు క్లోజ్ అని నోటీసు బోర్డులు అందించా రు అయినా తమ పిల్లలను చేర్చుకోవాలని తల్లిదండ్రులు ఇంకా పాఠశాల చుట్టూ తిరుగుతున్నారు. కేజీబీవీ పాఠశాలలో ఒకవైపు విద్యార్థుల అడ్మిషన్ల మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు మౌలి క సదుపాయాల కొడత విధులు నిర్వహిస్తున్న ఎస్వోలు ఇతర సిబ్బందిపై తీవ్ర ఒత్తి డిని ఎదుర్కొంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. నిర్మల్ జిల్లాలోని అన్ని కేజీబీవీలో ఒక్కొక్క తరగతిలో 40 మంది అడ్మిషన్లను మాత్రమే తీసుకోవాల్సి ఉండగా నర్సాపూర్ దిల్వార్పూర్ నిర్మల అర్బన్ లక్ష్మణ్ చందా మామడ సారంగాపూర్ తదితర ప్రాంతాల్లో రెట్టింపు అడ్మిషన్లు నమోదు చేసుకోవడంతో తమ పిల్లలను కచ్చితంగా కేజీబీవీలో చేర్పించుకోవాలని తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు మంత్రుల సిఫార్సులను కళాశాలపై రుద్దడంతో వారు మనోవేదనకు గురవుతున్నారు.సౌకర్యాల విషయంలో స్పందించని ప్రజాప్రతినిధులు తమ అనుచరుల పిల్లలు మాత్రం కేజీబీవీ లో చేర్చుకోవాలని ఒత్తిడి తేవడంపై ఎస్వోలు మానసిక ఆవేదనకు గురవుతున్నారు. పిల్లలను ఎక్కువగా చేర్చుకుంటే మెనూ మారుతుందని ఇతర సదుపాల కల్పనలో నిర్లక్ష్యం పేరుతో ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించి విధుల్లో ఉన్న ఎస్వోలు వారి సిబ్బందిపై చర్యలు తీసుకోవడం కాకుండా సర్వీస్ నుంచి తొలగించడంపై చర్చ జరుగుతుంది.వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోగా ఉన్న నిధులతో సర్దుబాటు చేసి సౌకర్యాలు కల్పిస్తున్న అధికారులు తమపై చర్యలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ అభిలాష అభినందనలతో పాటు అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సులోమికరణతో పాటు మండల స్థాయి అధికారులు కూడా కేజీబీవీలను తని ఖీ చేసి పడలెత్తిస్తున్నంతో విధులు నిర్వహిం చే సిబ్బంది ప్రతిరోజూ కత్తి మీద స్వాముల డ్యూటీ చేయవలసి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు విద్యార్థుల సంఖ్య కనుగుణంగా అదనపు వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

**బెంగళూరు**

ర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయనున్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కారణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు.ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు.కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు.ఛాతిలోనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అసంపూర్ణంగానే సింగరేణి క్వార్టర్ల పట్టాలు

**అదిలాబాద్**

బెల్లంపల్లిలో పురాతన సింగరేణి క్వార్టర్ల పట్టాల ప్రక్రియ అసంపూర్ణంగానే మిగిలిపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో బెల్లంపల్లిలోని బొగ్గు గనులతో వెలసిన తొలితరం సింగరేణి క్వార్టర్లకు పట్టాలిచ్చా రు. 4500 క్వార్టర్లను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. దీంతో ఈ క్వార్టర్లు రెవెన్యూ ఆధీనంలోకి మారిపోయా యి. పట్టాల అందజేత గత ఎన్నికల ముం దు మొదలైంది. దీంతో అసంపూర్ణంగానే ఈ ప్రక్రియ ఆగిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరాక బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన గడ్డం వినోద్ పట్టాల ప్రక్రియను పూర్తి చేస్తానని చెప్పారు. అయితే ఆయన హాయం లో కూడా పట్టాల నమోదు కొంతమేరకు చేపట్టి పూర్తి చేయలేకపోయారు. దీంతో పట్టాల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా ఉండిపోయింది. పట్టాల ప్రక్రియ పరిపూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సింగరేణి యజమాన్యం సరెండర్ చేసిన సింగరేణి క్వార్టర్లకు పట్టాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలి. కానీ మధ్యలోనే వాటికి ఎగనామం పెట్టడంతో ఇళ్ల పట్టాల సమస్య అపరిస్కృతంగా మిగిలిపోయింది.

సింగరేణి క్వార్టర్లు సొంతం కావడంతో కార్మి కుల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతున్నది. ఇదే తరుణంలో అసంపూర్ణంగా మిగి లిపోవడంతో పట్టాలు చేతికందక మిగితా కార్మికులు బాధను కూడా వ్యక్తం చేస్తున్నా రు. ప్రకటించిన నివాస పట్టాలు యావత్ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందకుండా నే ముగించారు. మరో దఫా పట్టాల నిర్వహణను చేపడతారని ఎదురుచూస్తున్నారు. పూర్తిస్థాయిలో పట్టాలను చేపట్టకుండా మ ధ్యంతరంగా ముగించడం పట్ల లబ్ధిదారులు తెగ బాధపడి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పెండింగ్‌లో ఉన్న పట్టాల వైపు దృ ష్టి పెట్టాలని కోరుతున్నారు. పట్టాలు పొం దని కార్మికులు విద్యుత్ కనెక్షన్ తీసుకునే సౌకర్యాన్ని కోల్పోతున్నారు. ఇప్పటివరకూ సింగరేణి సంస్థ నుంచి పొందు తున్న విద్యు త్ సదుపాయం ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఎంతకాలం సింగరేణి విద్యుత్తు ఉంటుందో? ఎప్పుడు తొలగిస్తారో ఆందోళనలో కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు.ఇళ్ల పట్టాలకు నోచుకోని సింగరేణి కార్మికులకు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయం అందని ద్రాక్షగా మారింది. సింగరేణి నుంచి అప్పగించిన క్వార్టర్లకు పట్టాల ఘట్టం పరిపూర్తి కాలేదు. సింగరేణి కాలనీలో ప్రభుత్వ విద్యుత్తు సదుపాయం కల్పన కూడా ఇంకా పూర్తి కాలేదు. కొన్ని కాలనీలో విద్యుత్ స్తం భాలు వేసి వైరింగ్ చేశారు. మరి కొన్ని బస్తీ ల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాట్ల పనులే సాగుతున్నాయి. విద్యుత్ పనులు పాక్షికంగా జరి గాయి. పట్టాలు పొందని ఎంతోమంది లబ్ధిదారులు విద్యుత్తు సదుపాయాన్ని పొందలే కపోతారు. ఈ విషయాన్ని అధికారులు, ఎమ్మెల్యే తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. సగానికి పైగానే సింగరే ణి క్వార్టర్లకు పట్టాలు పూర్తికాలేదు.పెండింగ్‌లో ఉన్న పట్టాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టా లు కోసం మరోసారి అవకాశం ఇవ్వాలన్న ప్రజల విన్నపాలను లెక్కలోకి తీసుకోవాలి. ఇంతకు పూర్వం లబ్ధిదారుల్లో పట్టాల కోసం చేసుకున్న అప్లికేషన్లో చాలా వరకు సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ అయ్యాయనీ వాపోతున్నారు. దీంతో ఇచ్చిన గడువులో నిర్ణీత కాలంలో పట్టాలు చేతికి రాకుండా పోయా యి. మెజార్టీగా తగినంత సమయం వెచ్చించకపోవడం వల్లనే లబ్ధిదారుడి చేతికి పట్టా అందలేకుండా పోయిందన్న వాదనలు ఉన్నాయి.ఈ రకంగా పట్టాల సమస్య బెల్లంపల్లిలో అసంపూర్ణంగా మిగిలిపోయింది. లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాల్సిన అవ స రం ఎంతైనా ఉన్నది. ప్రజల కోసం, ప్రకటించిన ఇళ్ల పట్టాల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పట్టాలకు అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉంది. ఇలా జరగ ని పక్షంలో వందలాది మంది ఇళ్లపట్టాలను కోల్పోవల్సివస్తుందనీ వాపోతున్నారు. మొక్కుబడిగా గత ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మె ల్యే పట్టాల అందజేతను హడావిడిగా కొనసాగించారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దాని ఫలితంగానే పెండిం గ్లో పెద్ద ఎత్తున పట్టాలు మిగిలిపోయాయ న్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఒక్కరికీ పట్టాలు చేతికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఎంతైనా ఉందన్న విషయాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

# మీ సేవలో మరిన్ని సేవలు

**హైదరాబాద్**

తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. మీసేవా ద్వారా మరో రెండు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తో పాటు మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ను మీసేవా ద్వారా పొందే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ సర్కార్ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ-సేవా కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 30వ తేదీ నుంచే ఈ 2 కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గతంలో మ్యారేజీ సర్టిఫికెట్ ను సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్దకు వెళ్లి అప్లికేషన్ చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా నేరుగా మీసేవా ద్వారానే అప్లయ్ చేసుకోవచ్చు.తాజా సేవల్లో భాగంగా%%. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూ వరుల మ్యారేజీ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.మరోవైపు ల్యాండ్ మార్కెట్ వాల్యూకి సంబంధించిన సేవలను కూడా మీసేవా ద్వారా పొందవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లు మీసేవాలో అందుబాటులోకి రావటంతో రియల్ ఎస్టేట్ తో పాటు క్రయవిక్రయాలు జరిపే వారికి సులభంగా ఈ ధ్రువపత్రాన్ని పొందే అవకాశం లభించినట్లు అయింది.ఇప్పటికే మీసేవా ద్వారా పలు సేవలు అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే.తాజాగా వచ్చిన ఈ రెండు కొత్త సేవలతో ప్రజలకు మరింత లబ్ధి చేకూరనుంది.

# 60 దేశాల్లో సిగాచీ పరిశ్రమ

**మెదక్**

హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫ్యాక్టరీలో ఏం జరిగింది? ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా? ఆ కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా? కేవలం సెబీకి సమాచారం ఇవ్వడం వెనుక అసలు కథేంటి? ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు? ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉన్నారా? అందుకే మేనేజ్‌మెంట్ సైలెంట్‌గా ఉందా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. హైదరాబాద్‌లోని సిగాచి పరిశమ్రలో మూడు రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కంపెనీ వ్యవహారాలను ఓ వ్యక్తికి అప్పగించారట. ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్టు తెలుస్తోంది. ఆఫీసులోకి వెళ్తున్న సమయంలో భారీ ఎత్తున బ్లాస్ట్ సంభవిం చిందని అంటున్నారు. హైదరాబాద్ యూనిట్‌లో ఏం జరిగిందో యాజమాన్యానికి, సంబంధిత డైరెక్టర్లకు తెలీదని అంటున్నారు. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టు అయ్యింది. ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. దురదృష్టకరమైన ఘటన జరిగిందని చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించిన ఎలాంటి కారణాలు వివరించలేదు. ఎంతమంది చనిపోయారనేది చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిచి వేస్తున్నట్లు ప్రస్తావించిందని తెలుస్తోంది. ఫుల్ ఇన్స్యూరెన్స్ ప్లాంట్ అని చెబుతూనే, పెట్టుబడుదారులను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసింది. గడిచిన రెండురోజుల్లో 11 శాతం ఆ కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఘటన తర్వాత ఫీల్డ్‌లో ఎవరూ కనిపించలేదు. ఈ కంపెనీకి రబీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ కాగా, అమిత్ రాజ్ సిన్హా సీఈవో, డైరెక్టర్లు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫార్మా కంపెనీలో కీలకమైంది మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్. చెట్ల నుంచి తీసినవాటితో తెల్లటి పొడి తయారు చేస్తారు. మనం తీసుకునే టాబ్లెట్ చుట్టూ ఉండే తెల్లటి పొడి. ఆ మెటీరియల్ ఆ కంపెనీలో మేకింగ్ జరుగుతోంది. గడిచిన రెండేళ్లుగా ఆ కంపెనీకి దేశ, విదేశాలను భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆ కంపెనీ కార్యలపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. డ్రైయర్ యూనిట్‌లో పేలుడుసంభవించడంతో దాని ప్రభావం హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌పై పడిందని అంచనా వేస్తున్నారు. చివరకు మూడు అంతస్తుల భవనం నేలమట్టం అయ్యింది. హెయిర్ హ్యాండ్లింగ్‌లో యూనిట్‌ను తరచుగా తనిఖీలు చేపట్టాలి. ఆర్డర్లు ఎక్కువగా ఉండడంతో తనిఖీల విషయాన్ని పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రతీ నెల వెళ్లి చేతులు తడుపుకుని రావడం చేస్తున్నారన్న వాదన మరోవైపు బలంగా వినిపిస్తోంది. గుజరాత్‌లో ఆ కంపెనీకి ఉన్న రెండు యూనిట్లను విస్తరించారు. హైదరాబాద్ యూనిట్ విషయానికొస్తే 6400 మెట్రిక్ టన్నులసామర్థ్యం ఉందని అంటున్నారు. అధికంగా ఉత్పత్తికి ప్లాన్ చేసి ఇబ్బందులు తలెత్తినట్టు చెబుతున్నారు. మరోవైపు సిగాచి కంపెనీ రియాక్ట్ అయ్యింది. 40 మంది మృతి చెందినట్టు తెలిపింది.33 మందికి గాయాలు అయినట్టు వెల్లడించింది. మృతుల కుటుంబాలకుకోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వనుంది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కంపెనీ సెక్రటరీ వివేక్‌కుమార్ తెలిపారు.

# వృద్ధులందరికీ ఒకే పింఛన్ అవసరం

మలి వయసులో జీవితం సాఫీగా గడవాలంటే పింఛన్ చాలా ముఖ్యం. మన దేశ పింఛన్ ఆస్తులు చాలా స్వల్పంగా ఉన్నాయని 2025%-%26 ఆర్థిక సర్వే పేర్కొంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఆయా దేశాల జీడీపీల్లో 80 శాతంగా పింఛన్ ఆస్తులు ఉన్నాయి. కానీ మన దేశ జీడీపీలో 17 శాతం మాత్రమే ఉన్నాయని తాజా ఆర్థిక సర్వే తెలిపింది. నేడు 12 శాతం ఉద్యోగులకు మాత్రమే ఫార్మల్ పింఛన్ కవరేజీ ఉంది, అది కూడా అసమతుల్యంగా. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంఘటిత రంగ ఉద్యోగులకు పలు రకాల పింఛన్ స్కీంలు అందుబాటులో ఉన్నాయి. అసంఘటిత రంగానికి వస్తే జాతీయ పింఛన్ విధానం, అటల్ పెన్షన్ యోజనలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా స్వచ్ఛందంగా చేరే వారికే పింఛన్ లభిస్తుంది. ఈ రెండు స్కీంల ద్వారా దేశ జనాభాలోని కేవలం 5.3 శాతం మందే లబ్ధి పొందుతున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో పింఛన్ సార్వత్రికంగా అమలవుతున్నది. జపాన్‌లో 20%-%59 మధ్య వయసు పౌరులందరూ పింఛన్ కోసం ఫ్లాట్ రేట్ కంట్రిబ్యూషన్ స్కీములో తప్పనిసరిగా చేరాలి.



## వాళ్లు నేరస్థులు కారు!

మద్యానికి బానిస కావడం వ్యక్తిగత పతనం ఏ మాత్రం కాదని, దాన్నొక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా చూడాలని బాలీవుడ్ భామ జాన్వీకపూర్ అన్నారు. ఇటీవల ఓ సెమినార్‌లో పాల్గొన్న జాన్వీ.. ఈ విషయం గురించి మాట్లాడుతూ 'మద్యానికి బానిసైన వాళ్ల క్యారక్టర్‌ని తక్కువ చేసి మాట్లాడటం సరైన పద్ధతి కాదు. నిజానికి ఏ వ్యసనమైనా విలాసం కాదు. అదొక మానసిక రుగ్మత. ఒత్తిడి, ఆందోళన, ఇతర వ్యక్తిగత కారణాల వల్ల చాలామంది అనుకోకుండా వ్యసనాలకు లోనవుతుంటారు. సమాజం వారిని నేరస్థుల్లా కాకుండా.. చికిత్స అవసరమైన రోగుల్లా గుర్తించాలి. విమర్శించడం, దూరం పెట్టడం చేయకుండా, ప్రేమను పంచాలి. సమాజం నుంచి సానుభూతి, మద్దతు లభించినప్పుడే అలాంటివారు త్వరగా కోలుకోగలరు' అని చెప్పుకొచ్చింది జాన్వీకపూర్. సున్నితమైనఇలాంటి సామాజిక అంశంపై స్పష్టమైన అవగాహనతో జాన్వీ కపూర్ మాట్లాడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రాయలసీమ అభిమానులతో రణబాలి



వివాహానంతరం విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. 19వ శతాబ్దంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 11న విడుదల కానున్నది. తాజాగా ఈ సినిమా అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్నది. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు, అభిమానులు బైక్ ర్యాలీని నిర్వహించి, నూతనజంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాన్‌మీట్‌లో రాయలసీమ అభిమానులను విజయ్ దేవరకొండ కలుసుకొని ఆనందంగా గడిపారు. రాయలసీమకు ఎప్పుడు వచ్చినా సొంతూరుకి వచ్చిన అనుభూతి కలుగుతుందని విజయ్ దేవరకొండ అన్నారు. ఇందులో విజయ్ దేవరకొండ 'రణబాలి' అనే యోధుడిగా నటిస్తుండగా, అతని భార్య జయమ్మగా రష్మిక మందన్న కనిపించనున్నది.

## సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఆస్మాన్



శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్స్ పతాకంపై తొలి ప్రయత్నంగా 'ఆస్మాన్' పేరుతో ఓ చిత్రం రూపొందనున్నది. మేఘాంశ్ శ్రీహరి ఇందులో కథానాయకుడు. రామ్‌నందన్ దర్శకుడు. కొండారు వెంకటేశ్, శ్రీకాంత్ మన్నెం నిర్మాతలు. ఈ చిత్ర ప్రారంభోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సాయిదుర్గతేజ్ క్లాప్ ఇవ్వగా, సందీప్‌కిషన్ కెమెరా స్విచాన్ చేశారు. నిహారిక కొణిదెల స్క్రిప్ట్‌ని నిర్మాత, దర్శకులకు అందించారు. చిత్ర దర్శకుడు రామ్‌నందన్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ఇంకా హీరోలు విశ్వక్‌సేన్, రోషన్ కనకాల, తిరువీర్, నార్నే నితిన్, ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రామ్‌నందన్ అద్భుతమైన కథతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని, తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని హీరో మేఘాంశ్ శ్రీహరి నమ్మకం వ్యక్తం చేశారు. మూడు షెడ్యూల్స్‌లో సినిమాను పూర్తి చేస్తామని, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా సినిమా రానున్నదని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: షోయబ్, సంగీతం: ప్రశాంత్ ఆర్.విహారి.

# టాలీవుడ్‌లో మళ్లీ 'క్యాస్టింగ్ కౌచ్' వివాదం...

### ఎన్నారై యువతి ఆరోపణలపై పూనమ్ కౌర్ ఘాటు స్పందన



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మరోసారి 'క్యాస్టింగ్ కౌచ్' అంశం సంచలనంగా మారింది. సినిమా అవకాశాల పేరుతో నటీమణులను వేధించే ఘటనలు అప్పుడప్పుడూ వెలుగులోకి వస్తున్నప్పటికీ... తాజాగా ఒక ఎన్నారై యువతి చేసిన ఆరోపణలు ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీశాయి. న్యూయార్క్‌లో నివసిస్తున్న తెలుగు మూలాలున్న ఇన్‌ఫ్లుయెన్సర్ పికు నెమలి సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఆమె టాలీవుడ్‌కు చెందిన ఓ నిర్మాత తనను సినిమా అవకాశాల పేరుతో వేధించారని ఆరోపించారు. తనను కలవడానికి ఒక రిసార్ట్‌కు రావాలని ఒత్తిడి చేశారని, ఇండస్ట్రీలో ఉన్న చీకటి కోణాలను బయటపెడుతూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఈ వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ వివాదంపై ఫైర్‌బ్రాండ్ నటి పూనమ్ కౌర్ ఘాటుగా స్పందించారు. మహిళల సమస్యలపై ఎప్పుడూ గళమెత్తే ఆమె... ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు సావిత్రి, జయప్రద, భానుప్రియ, శ్రీదేవి, సౌందర్య వంటి గొప్ప నటీమణులు ఎందుకు లేరో చెప్పడానికి కారణం ఇదే అంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో ప్రతిభ ఉన్న తెలుగు అమ్మాయిలకు సరైన అవకాశాలు రాకపోవడానికి ఇలాంటి పరిస్థితులే కారణమని పూనమ్ పేర్కొన్నారు. టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ అనేది కొత్త సమస్య కాదు. గతంలో కూడా పలువురు నటీమణులు ఈ అంశంపై మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అవకాశాల కోసం లైంగికంగా వేధించడం, ఒత్తిడి చేయడం వంటి ఆరోపణలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి.పూనమ్ కౌర్ వ్యాఖ్యల చెప్పినదాని ప్రకారం... ఇలాంటి వేధింపుల వల్లే ఎంతోమంది ప్రతిభావంతమైన యువతులు ఇండస్ట్రీలోకి రావడానికి వెనకడుగు వేస్తున్నారని, లేదా మధ్యలోనే కెరీర్‌ను వదిలేస్తున్నారని అర్థమవుతోంది. ఈ ఘటనపై నెటిజెన్స్ రెండు వర్గాలుగా చర్చిస్తున్నారు. ఒక వర్గం పూనమ్ కౌర్ వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతూ, ఇండస్ట్రీలో పారదర్శకత అవసరమని చెబుతుండగా... మరో వర్గం ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని కోరుతోంది. ఈ తాజా ఘటన మరోసారి టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ సమస్యను ముందుకు తెచ్చింది. పూనమ్ కౌర్ చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో చర్చకు దారితీయగా... భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## నిజమేనా నే విన్నది నిజమేనా..



కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే ఆలోచనతో హీరో కిరణ్ అబ్బవరం తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్న వైవిధ్యకథాచిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్నారు. వి.మునిరాజు దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా ఏప్రిల్ 17న థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా నుంచి 'నిజమేనా నిజమేనా.. నే విన్నది నిజమేనా' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఎమోషనల్ ఫీల్‌తో సాగే ఈ పాటను సనరే రాయగా, వంశీకాంత్ రేఖన స్వరపరిచారు. జయశ్రీ పల్లెం ఆలపించారు. ఈ చిత్రానికి కెమెరా: అక్షయ్‌రామ్ పొదిశెట్టి.